క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



వాజేడు: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విజయ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో విజయ ఇక్కడ పని చేసి బదిలీపై వెళ్లారు. ఆమె స్థానంలో ఎంపీఓగా పని చేస్తున్న శ్రీకాంత్ నాయుడు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా విధులు నిర్వర్తించారు. కన్నాయిగూడెం ఎంపీడీఓగా పని చేస్తున్న విజయ తిరిగి వాజేడు ఎంపీడీఓగా విధుల్లో చేరారు.

నేడు ఏటీసీ ప్రారంభం

వాజేడు: మండల కేంద్రంలో నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) నేడు(శనివారం) భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో కొత్తగా పలు ఏటీసీ సెంటర్లను ఏర్పాటు చేయగా వాజేడులో నిర్మించారు.

బండి సంజయ్‌ని కలిసిన నాయకులు



ములుగు రూరల్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని శుక్రవారం జిల్లా బీజేపీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ బలరాం, కొత్త సురేందర్, నరేష్, రాంబాబు, తదితరులు ఉన్నారు.

భూములు ఇప్పించాలని వినతి



వెంకటాపురం(కె): తమ భూములు తమకు ఇప్పించాలని మండల పరిధిలోని వాడగూడెం, బెస్తగూడెం, నేలారుపేట గ్రామాల్లోని ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన రైతులు శుక్రవారం తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. బండారుపల్లి గ్రామంలో ఉన్న భూములను సుమారు 30 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నామని అన్నారు. కాగా కొంత కాలం క్రితం ఒంటిమామిడికి చెందిన ఆదివాసీలు వారి భూములు అంటూ సాగు చేసుకుంటున్న పంటను తీసుకువెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములు ఇప్పించాలని కోరుతూ కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని వాపోయారు. ఇప్పటికైన అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి తమ భూములు ఇప్పించాలని కోరారు. రైతులు నూకల రవి, తాండ్ర పోతురాజు, యాసం కృష్ణమూర్తి, కొమరయ్య, దామోదర్ రామెల్ల సత్యం తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం: ఊరట్టం వైపు దారికి అడ్డుగా పడిన చెట్టు



వాజేడు: పొలాల్లో విద్యుత్ లైన్‌పై విరిగి పడిన చెట్టు



గాలివాన బీభత్సం

- రోడ్లపై విరిగి పడిన చెట్లు, విద్యుత్ స్తంభాలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- పలు గ్రామాలకు రాకపోకలు బంద్

వాజేడు: మండలంలో గాలి, వాన బీభత్సం సృష్టించింది. దీంతో పలు చోట్ల చెట్లు విరిగి విద్యుత్ తీగెలపై పడి స్తంభాలు నేల కూలాయి. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మతు చర్యలు చేపట్టారు.

ఏటూరునాగారం: మండలంలోని దొడ్ల, మల్యాల గ్రామాల మధ్య జంపన్నవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో అవతల ఉన్న మల్యాల, కొండాయి, గోవిందరాజుల కాలనీ గ్రామాలు రెండు నెలలుగా జలదిగ్బంధంలో ఉండిపోయాయి. నాలుగు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జంపన్నవాగుపై ఏర్పాటు చేసిన పడవ సైతం నడవక పోవడంతో రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. ఇదిలా ఉండగా కొండాయి నుంచి ఊరట్టం వెళ్లే మార్గంలో భారీ వృక్షాలు విరిగిపడడంతో ఆ మార్గం కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ఇంటిపై పిడుగు పడి వస్తువులు ధ్వంసం

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని మేడారంలో నాలి దిబంగర్ ఇంటిపై పిడుగు పడింది. శుక్రవారం ఉదయం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. దీంతో నాలి దిబంగర్ ఇంటిపై పడడంతో ఇంటి పైకప్పులు దెబ్బతినడంతో పాటు ఇంట్లోని ఫ్యాన్, సామగ్రి కాలిపోయినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఇంటిపై పిడుగు పడిన శబ్దం రావడంతో తీవ్ర భయందోళనకు గురైనట్లు వారు తెలిపారు.



ఏటూరునాగారం: కొండాయి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న నది



వాజేడు:కూలిన విద్యుత్ స్తంభం



వాజేడు: మరమ్మతులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

ఉత్తమ మండపాలకు అవార్డులు

ములుగు: దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లాలోని ఉత్తమ మండపాలకు శుక్రవారం అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్ పర్సన్ నాగవెల్లి సరిత నరేంద్ర తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్తమ మండపాలకు అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలోని రామాలయం దగ్గర ఉన్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీకి ప్రథమ బహుమతి, శ్రీనివాస్ ప్రగతి కాలనీలోని మిత్ర యూత్ అసోసియేషన్‌కు ద్వితీయ బహుమతి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆస్ట్రాలజిస్ట్ కాళేశ్వరం సుమన్ శర్మ, ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నరేంద్ర నాగవేల్లి, డైరెక్టర్ శ్రీరాం కళ్యాణ్, గౌరవ సలహాదారులు పింగిళి నాగరాజు, కోడి ధర్మరాజు, దుర్గా శరన్నవరాత్రి కమిటీ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, గట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఓం ప్రకాశ్, ఇమ్మడి రాకేశ్ యాదవ్, దొంతిరెడ్డి రాకేష్ రెడ్డీ, బాణాల రాజకుమార్ పాల్గొన్నారు.



రామాలయం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులకు బహుమతి అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

వైద్యశిబిరం

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర ప్రాథమిక వైద్యశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సుజిత్ రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహక కల్పించారు. అనంతరం వైద్యశాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు భాస్కర్, పవన్ హెచ్ఈఓ కోటిరెడ్డి, సిబ్బంది ఏకలక్ష్మి, రామలక్ష్మితో పాటు తదితరులు ఉన్నారు.

బతుకమ్మ సంబురాలు



బతుకమ్మ ఆడుతున్న మహిళా సిబ్బంది

గోవిందరావుపేట: మండల పరిధిలోని చల్వాయి 5వ బెటాలియన్ ప్రాంగణంలో బతుకమ్మ పండుగను మహిళా సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కమాండంట్ సీతారామ్ హాజరై మాట్లాడారు. బతుకమ్మ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. అసిస్టెంట్ కమాండంట్ అనిల్ కుమార్, ఆర్ఐలు స్వామి, భాస్కర్, వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐటీడీఏలో..



ఐటీడీఏలో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగను ఆడ పడుచులు వైభవంగా నిర్వహించుకోవాలని ఏపీఓ వసంతరావు అన్నారు. అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంప్రదాయబద్దంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నియంత్రణకు చర్యలు

ఎస్ఎస్‌తాడ్వాయి: విద్యుత్ ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్) మధుసూదన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కాటాపూర్ 33 కేవీ విద్యుత్ లైన్ కవరర్ కన్డక్టర్ పనులను ఆయన పరిశీలించారు. విద్యుత్ లైన్ పనులు పకడ్బందీగా ఉండాలన్నారు. ఉద్యోగులు పని చేసే సమయంలో అన్ని రకాల భద్రత పరికరాలను ఉపయోగించాలన్నారు. జీసీఎం రాజుచౌహన్, ఎస్ఈ మల్సూర్, డీఈ నాగేశ్వర్‌రావు, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ లైన్ పనులను పరిశీలిస్తున్న అధికారులు

మిషన్ భగీరథ కార్మికుల ధర్నా



వెంకటాపురం(ఎం): ధర్నా చేస్తున్న సిబ్బంది



ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని రొయ్యూర్ వాటర్ ట్రీట్‌మెంట్ మిషన్ భగీరథ ప్లాంట్‌లో పనిచేసే కార్మికులు శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగు నెలల నుంచి వేతనాలు రావడం లేదన్నారు. పండుగ వస్తుంది.. పస్తులుండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్మికుడికి ఐటీ కార్డు, పీఎఫ్, ఈఎస్ఐ వెంటనే అమలు చేయాలని నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు.

వెంకటాపురం(ఎం): నాలుగు నెలలుగా వేతనాలు అందించడం లేదని మిషన్ భగీరథ సిబ్బంది శుక్రవారం మండలంలోని పాలంపేటలోని మిషన్ భగీరథ కార్యాయం ప్రధాన గేటుకు తాళం వేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వేతనాలు అందించాలని ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదన్నారు. వేతనాలు అందించేవరకు మిషన్ భగీరథ నీటిని అందించేదిలేదని నీటి సరఫరాను నిలిపివేశారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వేతనాలు అందించేలా చర్యలు చేపడుతామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

తాగునీరు అందించాలని నిరసన

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఆకులవారి ఘణపురంలో మానసపల్లిలో శుక్రవారం గ్రామస్తులు తాగు నీటి కోసం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు సురేష్ మహారాజ్ మాట్లాడుతూ.. తాగు నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి తాగు నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. మిషన్ భగీరథలో వర్కర్లకి జీతాలు రాకపోవడం ధర్నా చేస్తున్నారని తెలిపారు. దీంతో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని మోటార్లు, చేతి పంపులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

- తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు రవీందర్

మంగపేట: రాష్ట్రంలో అంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు పొడెం రవీందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివాసీ సేన నాయకులు పోలెబోయిన ఆదినారాయణ, మన్య సీమ పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడు తాటి నాగరాజు ఆధ్వర్యంలో వేర్వేరుగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్, నాగరాజు మాట్లాడుతూ.. 1976లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనం కోసం లోకూర్ కమిషన్ ప్రకారం ఎలాంటి ఆదిమ తెగల లక్షణాలు లేనటువంటి లంబాడాలను బీసీడీలో నుంచి ఎస్టీ జాబితాలోకి చేర్పిందన్నారు. 02 శాతం ఉన్న లంబాడీలను నోటిఫైడ్ ట్రైబల్(డీఎన్‌టీ) విద్యా అవకాశాల నిమ్మితం కలిపారెన్నారు. అప్పటి నుంచి అసలైన ఆదివాసీలకు చెందాల్సిన విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ లబ్ధి ఆదివాసీలకు అందకుండా లంబాడీలు దోచుకుపోతున్నారని ఆరోపించారు. ఆదివాసీల అస్తిత్వం కోసం ఈనెల 28న భద్రాచలంలో నిర్వహించే ధర్మ యుద్ధం మహాసభకు రాష్ట్ర ఆదివాసీ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆదివాసీ సంఘాల నాయకులు పొదెం నాగేష్, తోలెం నర్సింహారావు, సుధాకర్‌తపాటు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్



వెంకటాపురం(ఎం): అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మంగపేట: రాజుపేటలో పూజలు చేస్తున్న భక్తులు



ములుగు రూరల్: అన్నదానం చేస్తున్న భక్తులు

కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు

జిల్లా వ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు లక్ష్మీదేవీ అలంకరణతో పాటు పలు అలంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద అన్నదానం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దేవీనవరాత్రి ఉత్సవాల భక్త మండలి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

\- సాక్షి నెట్‌వర్క్



మంగపేట: బోరునర్సాపురంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



ఏటూరునాగారం: రామాలయంలో శాకాంబరి అలంకరణలో అమ్మవారు



చల్వాయిలో లలిత త్రిపురసుందరీ అవతారంలో అమ్మవారు



మంగపేట: లక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు



కమలాపురం రామాలయంలో..



ఏటూరునాగారం: మహాలక్ష్మీ అలంకరణలో..



ఏటూరునాగారం: సాయిబాబా ఆలయంలో..

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ములుగు రూరల్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాని కాలేజీ కరస్పాండెంట్ పిచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం మహర్షి డిగ్రీ కాలేజీలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం చివరి రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు ద్వారా విద్యార్థులు వ్యక్తిగత నైపుణ్యాలను అభివృద్ధి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంజయ్ కుమార్, సుధాకర్, వెంకట్‌రెడ్డి, శాంత కుమార్ తదితరులు ఉన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



ములుగు రూరల్: ఐలమ్మ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న నాయకులు



మంగపేట: రజక సంఘం ఆధ్వర్యంలో..

జిల్లా వ్యాప్తంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలు పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన దీరవనిత ఐలమ్మ అన్నారు. సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



ఏటూరునాగారంలో..



ఏటూరునాగారం: చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, మహిళలు

మోడల్ సోలార్ విలేజ్ స్కీంపై అవగాహన

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో పంచాయతీ సిబ్బందికి మోడల్ సోలార్ విలేజ్ స్కీంపై విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద్భంగా టీజీ రెడ్ కో జిల్లా మేనేజర్ రాజేందర్ గ్రామాల్లో సౌరశక్తి వినియోగం, సోలార్ స్కీమ్ పథకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్ఏడీఈ అకిటి స్వామి, ఏఈ హనుమాన్ దాస్, సబ్ ఇంజనీర్ సూర్య ప్రకాశ్, ఎల్ఐ వీరాస్వామి, ఏఎల్ఎంలు ఫరీద్, పాషా, తదితరులు ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు